# హైదరాబాద్ పల్స్
జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020
- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 91 | పేజీలు : 08 | బుధవారం | 08-04-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.




2

## సింగిల్ డిజిట్‌కు
# పరిమితం

ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కు పరిమితం: హరీశ్ రావు

కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని సీఎం పగటి కలలు కంటున్నారన్న హరీశ్ రావు

రెండున్నరేళ్ల పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూని చేశారని ఆగ్రహం

కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా రాదన్న హరీశ్ రావు

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ గెలవబోదని, సింగిల్ డిజిట్‌కు పరిమితమవుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పరిగి ఇండస్ట్రియల్ పార్క్ బాధితులను కలవడానికి బయలుదేరడంతో పోలీసులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు సహా పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. శంషాబాద్ పోలీసు....తరువాయి 2 లో



### దేశం కోసం నేను,నా ప్రజలు
## ప్రాణత్యాగానికి సిద్ధం

దేశం కోసం నేను,నా ప్రజలు ప్రాణత్యాగానికి సిద్ధం: ఇరాన్ అధ్యక్షుడు 2

14 మిలియన్లకు పైగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారన్న పెజెష్కియాన్

పోరాటాన్ని ఆపే ప్రసక్తి లేదని స్పష్టీకరణ

ఇరాన్ కోసమే నిలబడ్డాను.. నిలబడతానని వ్యాఖ్య

# అరెస్టులు కొత్త కాదు

### బీఆర్ఎస్ నేతలను నిర్బంధించడంపై కేటీఆర్ ఫైర్..

తమకు అరెస్టులు కొత్త కాదని వ్యాఖ్య!

పరిగి భూసేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళుతున్న బీఆర్ఎస్ నేతల నిర్బంధం

ప్రభుత్వ చర్యలను పిరికిపంద చర్యలుగా అభివర్ణించిన కేటీఆర్

ఉద్యమ కాలం నుంచి ఇలాంటివి ఎన్నో చూశామని వ్యాఖ్య

అక్రమంగా నిర్బంధించిన నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్

ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడతామని స్పష్టీకరణ



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

పరిగి భూసేకరణ బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతల అరెస్టులు, గృహనిర్బంధాలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను ఆయన 'పిరికిపంద చర్యలు'గా అభివర్ణించారు. పరిగి నియోజకవర్గంలో తమ భూములను కాపాడుకోవడానికి పోరాడుతున్న రైతులకు మద్దతు...తరువాయి 2 లో

2

### మళ్లీ అధికారంలోకి రావాలంటే..సైనికుల్లా పని చేయాలి

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

2

### అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి

### ఫేక్ ప్రిడిక్షన్‌లను నమ్మొద్దు.. జాగ్రత్త

2

సీపీ సజ్జనార్



# కేరళంలో కూడా మార్చేస్తారు

తెలంగాణలో కేసీఆర్‌ను ఎలా మార్చారో, కేరళంలో కూడా విజయన్‌ను మార్చేస్తారు : రేవంత్

కేరళం రాష్ట్రంలోని కోవలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

కేరళం సీఎం పినరయి విజయన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన రేవంత్ రెడ్డి

తెలంగాణ అభివృద్ధిపై పరిశీలించుకోవచ్చని సవాల్

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

కేరళం సీఎం పినరయి విజయన్ తన 120 నెలల పాలనలో పూర్తిగా విఫలమయ్యారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కేరళంలో సరైన అవకాశాలు లేక యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లారని ఆరోపించారు. కేరళంలో వృద్ధులు, చిన్నపిల్లలే ఎక్కువగా కనిపిస్తున్నారని తెలిపారు. విద్యావంతులు నైపుణ్యం కలిగిన యువత విదేశాలకు వెళ్లడం సరికాదన్న ఆయన వాళ్లు తిరిగొచ్చి ఉపాధి పొందేలా చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ మాదిరి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం లాంటివి కేరళంలో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి వివరించారు.తెలంగాణలో ఏ మూలకైనా వెళ్లి తాము అమలు చేస్తున్న సంక్షేమ,

### విముక్త ప్రాంతంగా 2
# మారింది



తెలంగాణ మావోయిస్టు విముక్త ప్రాంతంగా మారింది : డీజీపీ శివధర్ రెడ్డి

తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో డీజీపీ శివధర్‌రెడ్డి పర్యటన

వెంకటాపురం మండలం పామునూరులో పోలీస్ ఔట్ పోస్టుకు శంకుస్థాపన

కర్రెగుట్టల్లో రోడ్లు వేయడం శుభపరిణామమన్న డీజీపీ శివధర్ రెడ్డి

## తెలంగాణ కూతురుగా
# చెబుతున్నా..!

### కేరళ ప్రజలకు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి

"జై తెలంగాణ, జై కేరళ" అంటూ ప్రసంగం ప్రారంభం

తెలంగాణలో ఆరు గ్యారెంటీలు ఇచ్చి మోసం చేశారన్న కవిత

ఉచిత బస్సు మినహాయించి ఏ హామీని నెరవేర్చలేదన్న కవిత

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళలో కాంగ్రెస్ పార్టీకి ప్రచారం చేశారని, ఇచ్చిన హామీలు అమలు చేశామని నమ్మించే ప్రయత్నం చేశారని అన్నారు..తరువాయి 2 లో




# ఇది భారత్ గర్వించదగిన క్షణం

కల్పక్కం అణు రియాక్టర్ క్రిటికాలిటీ సాధించడంపై సీఎం చంద్రబాబు హర్షం

ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ క్షణమని వ్యాఖ్య

భారత అణు కార్యక్రమం రెండో దశలో ఇది కీలక ముందడుగు అని వెల్లడి

ప్రధాని మోదీ నాయకత్వంలోనే ఇంధన భద్రత సాధ్యమని ప్రశంస



హైదరాబాద్ పల్స్,అమరావతి

కల్పక్కంలో స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ అణు రియాక్టర్ (గాఖీదీ=) క్రిటికాలిటీని సాధించడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగ్గ క్షణమని, దేశ పౌర అణు ప్రస్థానానికి ఇదొక గొప్ప ప్రోత్సాహమని ఆయన అన్నారు. ఈ చరిత్రాత్మక విజయం సాధించిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు చంద్రబాబు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో స్పందిస్తూ, "భారత అణు కార్యక్రమం రెండో దశలో ఇది ఒక కీలక ముందడుగు.....తరువాయి 2 లో

# తెలంగాణ కూతురుగా చెబుతున్నా..!

మొదటి పేజీ రువాయి

ఎన్నికల సమయంలో వారు ఆరు గ్యారెంటీలు ఇచ్చారని, కానీ కేవలం సగం గ్యారెంటీ 'ఉచిత బస్సు'ను మాత్రమే అమలు చేశారని పేర్కొన్నారు. తాను తెలంగాణ బిడ్డనని, త్వరలో రాజకీయ పార్టీని కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో కేరళ ప్రజలను మోసగిస్తున్నారని ఆరోపించారు. ఆడపడుచులకు నెలకు రూ.2,500, యువతకు ఉద్యోగాలు, రైతులకు బోనస్, పెన్షన్ పెంపు వంటి హామీలు ఇచ్చి కూడా వాటిని అమలు చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారిందని ఆరోపించారు. అవినీతి ద్వారా తెలంగాణ నుంచి వచ్చిన సొమ్మును కాంగ్రెస్ కేరళలో ఖర్చు చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎల్డీఎఫ్‌కు ఓటు వేయాలని కోరారు.

# దేశం కోసం నేను,నా ప్రజలు ప్రాణత్యాగానికి సిద్ధం

మొదటి పేజీ రువాయి

ఇరాన్ రక్షణ కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆ దేశ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ అన్నారు. దేశానికి చెందిన 14 మిలియన్లకు పైగా ఇరాన్ ప్రజలతో పాటు తానూ దేశం కోసం ప్రాణాలను త్యాగం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కాల్పుల విరమణకు పలు దేశాలు మధ్యవర్తిత్వం వహిస్తోన్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏదేమైనా పోరాటాన్ని ఆపే ప్రసక్తి లేదని అన్నారు. ఇరాన్ కోసమే నిలబడ్డాను, ఇక ముందు కూడా నిలబడతానని పేర్కొన్నారు.ఇరాన్ హార్మూజ్ జలసంధిని తెరవకపోతే ఆ దేశంలోని అనేక స్థావరాలను, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటామని ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈసారి డెడ్‌లైన్ పొడిగింపు ఉండదని, ఇరాన్‌ను తమ బలగాలు ఒక్క రాత్రికే తుడిచి పెట్టేయగలవని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు ధీటుగా స్పందించారు. అమెరికా తాత్కాలిక ఒప్పందాలకు అంగీకరించబోమని, తమ శాశ్వత డిమాండ్లు అంగీకరించాలని చెబుతోంది. తాను, తమ దేశ ప్రజలు ప్రాణత్యాగాలకు కూడా సిద్ధమని ఇరాన్ అధ్యక్షుడు ప్రకటించడం చూస్తుంటే పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# అరెస్టులు కొత్త కాదు

మొదటి పేజీ రువాయి

తెలపడం నేరమా? అని కేటీఆర్ ప్రశ్నించారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ వంటి నేతలను అక్రమంగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన అన్నారు.రైతుల ఆవేదనను వినాల్సింది పోయి, వారికి మద్దతుగా వస్తున్న విపక్ష నేతలపై ఆంక్షలు విధించడం ద్వారా ప్రభుత్వం తన బలహీనతను బయటపెట్టుకుంటోందని కేటీఆర్ విమర్శించారు. "అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్తేమీ కాదు. తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఇలాంటి ఎన్నో ఆంక్షలను ఎదుర్కొన్నాం. ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడతాం" అని స్పష్టం చేశారు.పరిగిలో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల అనుమతి లేకుండా సాగిస్తున్న బలవంతపు భూసేకరణను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ ఎంతటి పోరాటానికైనా సిద్ధమని, బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. అక్రమంగా నిర్బంధించిన నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఫేక్ ప్రిడిక్షన్‌లను నమ్మొద్దు.. జాగ్రత్త

మొదటి పేజీ రువాయి

హైదరాబాద్, ఏప్రిల్ 7: ఐపీఎల్ మ్యాచ్‌ల పేరుతో ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు పెరిగిపోతున్నాయని... ఈ ఉచ్చులో పడవద్దని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరిక జారీ చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌పై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సీపీ స్పందించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఫేక్ క్రికెట్ ప్రిడిక్షన్ ఛానెల్స్ దందా చేస్తున్నాయని.. టాస్, మ్యాచ్ ఫలితాలు ముందే చెబుతామని అమాయకులను బెట్టింగ్ ఉచ్చులోకి లాగుతూ మోసం చేస్తున్నాయని సీపీ తెలిపారు. ఇన్‌ఫ్లుయెన్సర్లు కూడా ఈ అసత్య ప్రచారాల్లో పాల్గొంటున్నారని అన్నారు.ఈ ఫేక్ ప్రిడిక్షన్ ఛానెల్స్.. ముందుగా ఎన్‌రోల్ చేయించి, తర్వాత బెట్టింగ్ యాప్‌ల లింకులు పంపి మోసం చేస్తున్నాయని సజ్జనార్ అన్నారు. బెట్టింగ్ వల్ల కష్టపడి సంపాదించిన డబ్బును అమాయకులు కోల్పోతున్నారని ఆయన చెప్పారు. ఫేక్ ప్రిడిక్షన్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని సీపీ హెచ్చరించారు. ఫేక్ ప్రిడిక్షన్‌లు, బెట్టింగ్‌లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం కఠిన చర్యలు తీసుకుంటుందని సీపీ తెలిపారు.ఇప్పటివరకు 494 పెయిడ్ యాడ్స్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు బ్లాక్ చేశారని సీపీ చెప్పారు. సోషల్ మీడియాలో 129 ఫేక్ ప్రొఫైళ్లను తొలగించారన్నారు. బెట్టింగ్ యాప్‌లపై నిరంతర నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. మోసపూరిత యాడ్స్ కనిపిస్తే వెంటనే రిపోర్ట్ చేయాలని ప్రజలను సీపీ కోరారు. సైబర్ మోసం జరిగితే వెంటనే 1930కి ఫోన్ చేయాలని లేదా ఎఎవతీఎతీఅఎవ.స్ర్తశీజ.అఅ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# సింగిల్ డిజిట్‌కు పరిమితం

మొదటి పేజీ రువాయి

స్టేషన్‌కు తరలించిన పోలీసులు, ఆ తర్వాత వారిని విడుదల చేశారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని, తాను మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ రెడ్డి పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాదని వ్యాఖ్యానించారు. గత రెండున్నరేళ్ల పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సింగిల్ డిపాజిట్‌కు పరిమితమవుతుందని అన్నారు.ప్రతిపక్షాలు ప్రశ్నించకూడదని, ఆందోళనలు, ధర్నాలు నిర్వహించరాదని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, విచారణలు అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు తమను అరెస్టు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు. రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే అరెస్టు చేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల తర్వాత తెలంగాణలో రామరాజ్యం లాంటి కేసీఆర్ రాజ్యం వస్తుందని అన్నారు.

# ఇది భారత్ గర్వించదగిన క్షణం

మొదటి పేజీ రువాయి

ఈ విజయంతో మన దేశంలో ఉన్న విస్తారమైన థోరియం నిల్వలను మూడో దశలో వినియోగించుకోవడానికి మరింత చేరువయ్యాం" అని వివరించారు. ఈ పరిణామం దేశ దీర్ఘకాలిక ఇంధన భద్రతకు మార్గాన్ని బలోపేతం చేస్తుందని అభిప్రాయపడ్డారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోనే ఇంధన భద్రత దిశగా దేశం బలమైన అడుగులు వేస్తోందని చంద్రబాబు ప్రశంసించారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో స్వయం సమృద్ధి సాధించడంలో ఇటువంటి విజయాలు ఎంతో స్ఫూర్తినిస్తాయని ఆయన పేర్కొన్నారు.

# కేరళంలో కూడా మార్చేస్తారు

మొదటి పేజీ రువాయి

అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించవచ్చని పినరయి విజయన్ సహా ఎల్‌డీఎఫ్ నేతలకు స్పష్టం చేశారు. ఎన్నికలు కేరళం, తెలంగాణ మధ్య కాదన్న రేవంత్ యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ మధ్య జరుగుతున్నాయని తెలిపారు. పినరయి విజయన్ పని అయిపోయిందన్న రేవంత్‌రెడ్డి, మూడింట రెండొంతుల మెజార్టీతో యూడీఎఫ్ గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇటీవల తనపై పినరయి చేసిన విమర్శలను రేవంత్‌రెడ్డి తోసిపుచ్చారు.

**మోదీ, విజయన్‌ల మధ్య ఒప్పందం ఉంది**

తెలంగాణలో కేసీఆర్‌ను ఎలా మార్చారో కేరళంలో విజయన్‌ను కూడా అలా మారుస్తారని రేవంత్ రెడ్డి అన్నారు. విజయన్‌గాడ్ ఫాదర్ మోదీ దిల్లీలో ఉన్నారన్నారు. ఆయనే విజయన్‌ను కేసుల నుంచి రక్షిస్తున్నారని రేవంత్ వివరించారు. మోదీ, విజయన్ మధ్య ఒప్పందం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కేరళంలో సక్సెస్ స్టోరీ విజయన్ పాలనలో వచ్చింది కాదని ఉమెన్‌చాందీ, కరుణాకరన్ కేరళం అభివృద్ధి కోసం బాటలు వేశారన్నారు. పినరయి విజయన్‌కు కాలం అయిపోందని అన్నారు. తెలంగాణలోని ఏ మూలకైనా వెళ్లి మేం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారు పరిశీలించవచ్చున్నారు. ఈ విషయంలో తాను విజయన్‌కు సవాల్ విసురుతున్నానన్నారు.

**చర్చకు సిద్ధం**

పినరయి విజయన్ కేరళం ప్రజలను మోసం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇందుకు సంబంధించి తాను చాలా ఆధారాలు ఇచ్చానన్నారు. వారు తెలంగాణపై(పినరయి విజయన్) తప్పుడు సమాచారం ఇస్తున్నారని అన్నారు. దీనిపై పినరయి విజయన్‌తో చర్చకు తాను సిద్ధమని రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయనకు ఆదర్శవంతమైన నేతలు మోదీ, అమిత్?షానా లేక జ్యోతిబసు, సోమనాథ్ చటర్జీనా అని ప్రశ్నించారు. విజయన్ ప్రధాని మోదీ సూచనలు తీసుకుంటున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఒక మోదీ దిల్లీ నుంచి పాలిస్తే మరో మోదీ తిరువనంతపురం నుంచి పాలిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేరళంలో విజయన్? మోదీలా పాలిస్తున్నారన్నారు. ఓట్ల కోసం మోదీలానే విజయన్ తన పేరుతో ప్రచారం చేస్తున్నారన్నారు.

**సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌పై స్పందించిన కేరళ ముఖ్యమంత్రి**

తనతో చర్చకు రావాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌పై కేరళం సీఎం పినరయి విజయన్ స్పందించారు. రేవంత్‌రెడ్డితో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదని వివరించారు. రేవంత్‌తో చర్చకు దిగేందుకు తెలంగాణ రాష్ట్రంలో పార్టీలు ఉన్నాయని, రేవంత్ ప్రభుత్వ పనితీరుపై తెలంగాణ ప్రజలే తీర్పు ఇవ్వాలని విజయన్ తెలిపారు. కేరళంలో ఎన్నికల ప్రచార సభలో అభివృద్ధిపై తనతో చర్చకు రావాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరిన విషయం తెలిసిందే.

# విముక్త ప్రాంతంగా మారింది

మొదటి పేజీ రువాయి

తెలంగాణ మావోయిస్టు విముక్త ప్రాంతంగా మారిందని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. రాష్ట్రం నుంచి ఆరుగురు వ్యక్తులు ఉద్యమంలో ఉన్నారని, వారు కూడా బయటకు రావాలని కోరుతున్నామన్నారు. కొన్ని కారణాల వల్ల కర్రెగుట్టలు ప్రాంతం చాలా కాలం పాటు అభివృద్ధికి దూరమైందన్నారు. గూడేల్లో ఉన్నవారికి కనీస సౌకర్యాలు అందలేదన్నారు. కర్రెగుట్టల్లో రోడ్లు వేయడం శుభపరిణామమని తెలిపారు. ప్రభుత్వం తరఫునుంచి పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం ఏర్పడిందన్నారు.ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే రోడ్లు అత్యంత కీలకమని తెలిపారు. తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అటవీ ప్రాంతంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సువర్ణతో కలిసి డీజీపీ పర్యటించారు. కర్రెగుట్టల్లోని పామునూరు పోలీస్ ఔట్ పోస్ట్‌కు భూమిపూజ చేశారు. ఇంటర్ ఏజెన్సీ కోఆర్డినేషన్ సెంటర్‌కు ఆయన శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ- ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లో రోడ్లు వేసి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు.అభివృద్ధి దిశగా అడుగులు పడుతున్నాయి : కర్రెగుట్టలు ప్రాంత అభివృద్ధికి అటంకంగా ఉన్న సమస్య చాలా వరకు తీరిపోయిందని డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. అభివృద్ధికి దూరమైన ప్రాంతాలను మిగతా ప్రపంచంతో అనసంధానం చేయాలని, అలా చేస్తేనే ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు వేగం పుంజుకుంటాయని కేంద్ర, రాష్ట్రాలు భావించాయని తెలిపారు. ఏ ప్రాంతం అయిన బాగుండాలంటే మౌలిక వసతులు, భద్రత బాగుండాలన్నారు.కొన్ని కారణాల వల్ల కర్రెగుట్టల్లో అభివృద్ధికి దూరమైందని, ప్రస్తుతం చేస్తున్న కార్యక్రమాలతో అభివృద్ధి జరుగుతుందన్నారు. మున్ముందు ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ నక్సల్స్ విముక్త ప్రాంతంగా మారిందని వివరించారు. పామునూరు గ్రామస్థులకు బియ్యం, నిత్యావసర వస్తువులు, సోలార్ లాంతర్లను డీజీపీ పంపిణీ చేశారు. అటవీ చట్టాలను ఉల్లంఘించకుండా కర్రెగుట్టల్లో రోడ్లు వేస్తున్నామని ప్రిన్సిపాల్ చీఫ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సువర్ణ తెలిపారు. ఈ ప్రాంతంలో ఎకో టూరిజం అభివృద్ధికి మంచి అవకాశం ఉందన్నారు.

రోడ్డు భద్రతే అన్నింటికన్నా ముఖ్యం

అజాగ్రత్తతో వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోవద్దని సురక్షిత డ్రైవింగ్ అన్ని విధాల మేలని డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలంలో రోడ్డ భద్రతపై అరైవ్ అలైవ్ కార్యక్రమంలో డీజీపీ పాల్గొన్నారు. హెల్మెట్ లేకుండా, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. రోడ్డు భద్రత అందరి బాధ్యత అని ఆయన తెలిపారు.అటవీ చట్టాలను ఉల్లంఘించకుండా కర్రెగుట్టల్లో రోడ్డు వేయిస్తున్నామని ప్రిన్సిపాల్ చీఫ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సువర్ణ తెలిపారు. ఇక్కడ ఎకోటూరిజం అభివృద్ధికి అవకాశం ఉందని తెలిపారు. గతంలో తాడ్వాయి దాటి ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేయలేకపోయామన్నారు. ఇప్పుడు అడవుల్లోనూ ఎకో టూరిజం సాధ్యమవుతోందన్నారు. ములుగు జిల్లాలో ఏజెన్సీలోని వాటర్‌ఫాల్స్‌ను అభివృద్ధి చేస్తామన్నారు.

# మళ్లీ అధికారంలోకి రావాలంటే..సైనికుల్లా పని చేయాలి

మొదటి పేజీ రువాయి

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 07: తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని టీ పీసీసీ చీఫ్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళు ,, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీరుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళు ్తందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

మొదటి పేజీ రువాయి

ములుగు, ఏప్రిల్ 7: అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, రోడ్ సేఫ్టీ అన్నిటికన్నా ముఖ్యమని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. సురక్షిత డ్రైవింగే అన్ని విధాలుగా మేలని పేర్కొన్నారు. ఈరోజు(మంగళవారం) వెంకటాపురం మండల కేంద్రంలో అరీవ్ అలైవ్ కార్యక్రమానికి డీజీపీ శివధర్ రెడ్డి, ఎస్ఐబీ చీఫ్ సుమతి హాజరయ్యారు. ఈ సందర్భంగా రహదారి భద్రత రూల్స్ పాటిస్తామని ప్రమాణం చేయించారు.అనంతరం డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపొద్దని వాహనదారులకు సూచించారు. కారు బెల్ట్ పెట్టుకోకుండా డ్రైవింగ్ చేయొద్దని అన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపి ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. హెల్మెట్ లేకపోవడం వల్లే 75 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని.. 18 ఏళ్ల నుంచి 40 సంవత్సరాల వారే ఈ ప్రమాదాల బారిన పడుతున్నారని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.అంతకుముందు ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలం పామునూరు అటవీ ప్రాంతంలో పోలీస్ ఔట్ పోస్ట్, ఇంటలిజెన్స్ కో ఆర్డినేషన్ సెంటర్‌ను డీజీపీ శివధర్ రెడ్డి, ఐబీ చీఫ్ సుమతి, ప్రిన్సిపాల్ చీఫ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సువర్ణ, సీఆర్పీఎఫ్ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. కర్రెగుట్టల్లో రోడ్లు వేయడం శు భపరిణామమని పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలంటే రోడ్ల నిర్మాణం జరగాలని చెప్పుకొచ్చారు. కొన్ని కారణాల వల్ల ఇక్కడ అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఇంత త్వరగా రోడ్లు వేయడం అభినందనీయమని అన్నారు. రోడ్లు వేయడంతోనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు.

# ఎం.ఏ నగర్‌లో రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న టి.ఆర్.పీ రంగారెడ్డి జిల్లా నాయకులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, మియాపూర్ :** రంగారెడ్డి జిల్లాలోని మియాపూర్, ఎం.ఏ నగర్ ప్రాంతంలో బస్తీ ప్రజలు కలిసి నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టి.ఆర్.పీ) రంగారెడ్డి జిల్లా నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి బస్తీ నాయకులు అధ్యక్షులు యాది, ఉపాధ్యక్షుడు రాములమ్మ, లచ్చప్ప, తిమ్మయ్య, స్వామి, చిన్న తెల్లప్ప, చంద్రకాంత్ ఆహ్వానం మేరకు జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్ల వాసుకి, మీడియా ఇంచార్జ్ ప్రశాంత్ నేత పాల్గొన్నారు.ఈ సందర్భంగా టి.ఆర్.పీ నాయకులు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొని, బస్తీ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానికులు నిర్మించిన ఆలయం ప్రాంతంలో ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమైన నాయకులు, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రత్యేకంగా మిషన్ భగీరథ తాగునీటి సదుపాయం, పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తామని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ప్రజల అభివృద్ధి, ప్రాథమిక సదుపాయాల కల్పనలో టి.ఆర్.పీ పార్టీ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సామాన్యుడి ధైర్యం.. సమాచార హక్కు చట్టం...

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి: సయ్యద్ మాజీద్ అలీ

**పటాన్‌చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07:** సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) సామాన్యుడికి కొండంత ధైర్యమని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ మాజీద్ అలీ అన్నారు. హైదరాబాదులోని రవీంద్ర భారతి లో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జాతీయ చైర్మన్ డా. చంటి ముదిరాజ్,రాష్ట్ర అధ్యక్షులు సూర్య ప్రవంతి చేతుల మీదుగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి నియామక పత్రాన్ని అందించారు. అనంతరం మాజీద్ అలీ మాట్లాడుతూ.. పారదర్శకమైన పాలనకు ఆర్టిఐ ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రభుత్వ పాలనలో ఎలాంటి రహస్యాలు ఉండకూడదని తెలిపారు. సమాచార హక్కు చట్టం మాత్రమే కాదు- పాలనలో పౌరులు భాగస్వామ్యం కావడం అని అభిప్రాయపడ్డారు. ఈ చట్టాన్ని వ్యక్తిగత అవసరాలకు కాకుండా.. సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించాలని అన్నారు. 2005లో సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిందని,దీనితో పాలనలో పారదర్శకత పెరిగిందని చెప్పారు. జవాబుదారీతనం పారదర్శకంగా పనిచేసేందుకు సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరే సమాచారాన్ని అందించడంలో పీఐవో, ఏపీఐవో ల బాధ్యత కలిగి ఉండాలన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరిన సమాచారం అందించాలని సూచించారు. సమాచార హక్కు చట్టం 2005 లోని అంశాలు, ఆర్టిఐ దరఖాస్తు విధానం, దరఖాస్తుల స్వీకరణ, దరఖాస్తు ఫీజు, ఇవ్వాల్సిన సమాచారం, పీఐవో, ఏపీఐవో ల బాధ్యతలు తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ జాతీయ చైర్మన్ డా. చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు సూర్య ప్రవంతి, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్, రాష్ట్ర కోఆర్డినేటర్ కొంగటి రాజ్ కుమార్, సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# లింక్ రోడ్ల పనులను పరిశీలించిన పిఎసి చైర్మెన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 07, హైదరాబాద్ పల్స్ ప్రతినిధి :** చందానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి ఎన్.హెచ్ 65 (బిహెచ్ఇఎల్) కల్వర్టు నుండి నాల మీదుగా శ్రీదేవి థియేటర్ రోడ్డు వరకు నూతనంగా చేపట్టబోయే లింక్ రోడ్డు పనులను ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మెన్. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ రహదారి కల్వర్టు నుండి నాల మీదుగా శ్రీదేవి థియేటర్ రోడ్డు వరకు నూతనంగా చేపట్టబోయే లింక్ రోడ్డు పనుల ద్వారా ప్రజలకు ట్రాఫిక్ తగ్గి సమయం, ఇంధనం ఆదా అవునని, లింక్ రోడ్డు ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన పనులు ప్రారంభం అయ్యేలా చూడలని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జాతీయ రహదారి శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్ పూర్ వరకు రూ. 45 కోట్ల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే 2.7 కె.ఎం పొడవుతో 4 లెన్ రహదారి విస్తరణ మరియు 2 లెన్ సర్వీస్ రహదారి విస్తరణ పనులను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని, రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలని, పనులలో అలసత్వం ప్రదర్శించకుడదని, త్వరితగతిన రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలని, పక్క ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే ప్రజలకు అందుబాటులో కి తీ సు క ు వ స్తా మ ని తెలిపారు.చుట్టుపక్కల కాలనీ వాసులకు ,ప్రజలకు సాంత్వన చేకూరేల పనులు చేపడుతామని, ఎన్నో ఏండ్ల సమస్య త్వరలోనే తిరునని, ప్రజల సౌకర్యార్థం ,ప్రజావసరాల దృష్ట్యా శ్రీదేవి థియేటర్ నుండి అమీన్ పూర్ వరకు రోడ్డు త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుంది అని, రద్దీ ప్రాంతంలో ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతామని, రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, రోడ్డు విస్తరణ వలన ట్రాఫిక్ తగ్గి, సమయం, వాహనాల ఇంధనం తగ్గునని,ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని, అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ప్రాజెక్ట్స్ అధికారులు డి.ఇ శిరీష నాయకులు, కార్యకర్తలు కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.



# హక్కుల కోసం గళమెత్తిన ఉద్యమకారులు

**ఈ నెల 18న హైదరాబాద్‌లో భారీ సభకు కదలిరండి**
**సీనియర్ ఉద్యమ నాయకులు కోదాటి వెంకన్న**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ మండలం, ములకలపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలంగాణ సీనియర్ ఉద్యమకారుడు కోదాటి వెంకన్న ఉద్యమకారులకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన హైదరాబాద్ తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల మహాసభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ విజయశాంతి హాజరుకానుండగా, రాష్ట్రవ్యాప్తంగా పలువురు ప్రముఖ ఉద్యమ నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొననున్నట్లు తెలిపారు. తెలంగాణ సాధనలో తమ జీవితాలను అంకితం చేసిన ఉద్యమకారుల హక్కుల సాధనకే ఈ సభ ప్రధాన వేదికగా నిలుస్తుందని అన్నారు.మన నినాదం -- మన హక్కు" అనే భావంతో జరుగుతున్న ఈ మహాసభ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మళ్లీ చైతన్యపరచనుందని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఉద్యమకారులు ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకుంటూ, అక్రమ కేసుల్లో జైలు జీవితం గడిపిన రోజులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. వారి త్యాగాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఆలస్యం చేయకుండా స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముందుకు రావాలని అన్నారు. హైదరాబాద్‌లో ఈ నెల 18న జరగనున్న ఈ మహాసభకు మహబూబాబాద్ జిల్లా సహా రాష్ట్ర నలుమూలల నుంచి ఉద్యమకారులు, భారీగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోదాటి వెంకన్న పిలుపునిచ్చారు. "హక్కుల సాధన కోసం మళ్లీ ఒక్కటవుదాం - ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టుదాం" అని ఆయన పేర్కొన్నారు.



# బాలుడి అదృశ్యం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, రంగారెడ్డి జిల్లా :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామానికి చెందిన వడ్డే మల్లేష్ కి ఇద్దరు కొడుకులు గత వారం రోజులుగా పాలమాకులు గ్రామ చెరువులో తన పెద్ద కొడుకు ఈత కొట్టడానికి వెళ్లడం గమనించిన మల్లేష్ మళ్లీ ఇలా చెరువుకి ఈత కొట్టడానికి వెళ్లొద్దని వారించాడు. ఈ తరణంలో సోమవారం ఉదయం ఇంట్లో నుండి వెళ్లిపోయినట్టు గుర్తించి శంషాబాద్ పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగింది. బాలుడు ఆచూకీ లభిస్తే 9666282566 అనే నెంబర్ కి సమాచారం అందించాల్సిందిగా బాలుడు తండ్రి కోరారు.


# నూతన బోర్ ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోల సుధాకర్ రెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ నియోజకవర్గం మండలం బాణపురం గ్రామంలో బుడగ జంగం కాలనీలో ఎమ్మెల్యే డా. పెట్లోళ్ల సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు బోర్ వేయించి పుష్కళంగా నీరు పడటంతో కాలనీ వారు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తు హర్షం వ్యక్తం చేసినారు. మంగళవారం రోజు బోర్ కు పూజ చెసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభం చేసినా సర్పంచ్ అనిల్ పూజ నిర్వహించి పాల్గొన్న నాయకులకు శాలువా పూలమాలతో సన్మాశీనిచ్చిన స్థానిక సర్పంచ్ అనిల్.వారితో సర్పంచ్ లు విష్ణువర్ధన్ రెడ్డి, మోహన్ రెడ్డి, బాణపురం రాజు ముదిరాజ్, మహేష్ చౌహన్, గోపాల్ రెడ్డి, షారుఖ్ ఖాన్ కౌన్సిలర్స్, మాజీ ఎంపీటీసీ ముంతాజ్, ఉపసర్పంచ్ శంకర్, వార్డ్ సభ్యులు దుర్గయ్య. మల్లన్న, విఠల్ యాదవ్, అడివప్ప పటేల్, యాకోబు.ఆకాష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షులు, డప్పు సాయిలు, కేశయ్య, లక్ష్మణ్, బజ సాయిలు, చిన్న లక్ష్మణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# జొన్న మరియు వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

## మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, నారాయణఖేడ్ :** మనూర్ మండల కేంద్రంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంది అని రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు అని రైతులకు రైతు రుణమాఫీ 2 లక్షల వరకు చేస్తామని దొంగ మాటలు మాయమాటలు చెప్పి ఏ ఒక్కరికి కూడా రుణమాఫీ చేయలేదు అని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 15000 వేల రూపాయలు ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసి రెండు పర్యాయాలు రైతు భరోసా పథకం వేయకుండా రైతులను మోసం చేసి ఈ పంటకు కూడా ఎన్ని ఎకరాలు ఉన్న ఒక ఎకరాకు 6000 మాత్రమే వేసి రైతులను మోసం చేస్తుంది అని తెలిపారు. అలాగే నారాయణఖేడ్ నియోజకవర్గంలో జొన్నలు, కందులు, మొక్కజొన్న మరియు వరి పంటలు చేతుకు వచ్చి రోజులు గడుస్తున్న ఈ ప్రభుత్వం ఈ పాలకులు నియోజకవర్గంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయక అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే నియోజకవర్గంలోని అన్ని మండలాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం ఎన్నికల హామీలు ఇచ్చిన ప్రకారం ప్రతి పంటకు బోనస్సు వేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్ మాజీ జడ్పిటిసి నాగేందర్, మాజీ సర్పంచ్ సుధాకర్ తదితరులు ఉన్నారు.

## 135వ అంబేద్కర్ జయంతి నేపథ్యంలో బహుజన గర్జనకు పిలుపు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు రాబోయే "బహుజన ఓరుగల్లు పోరు గర్జన సభ"ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎల్. విజయ్ కాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను అధ్యక్షత వహించారు...ఈ సందర్భంగా విజయ్ కాంత్ మాట్లాడుతూ, 135వ అంబేద్కర్ జయంతి కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, అది సమానత్వం, స్వాభిమానం, హక్కుల సాధన కోసం పోరాడే ప్రతి బహుజనుడికి ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో కొనసాగుతున్న అసమానతలు, అన్యాయాలపై బహుజనులు ఐక్యంగా గళమెత్తాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.రాబోయే ఓరుగల్లు గర్జన సభను సామాజిక చైతన్యానికి, రాజకీయ అవగాహనకు వేదికగా మలచాలని ఆయన పిలుపునిచ్చారు. కాకతీయ డిగ్రీ కాలేజ్‌లో నిర్వహించనున్న ఈ సభకు గ్రామాలు, పట్టణాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి ఐక్యతను చాటాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వేలాదిగా ప్రజలను సమీకరించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని, ఈ సభ ద్వారా బహుజనుల స్వరాన్ని బలంగా వినిపించాలని నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బోట్ల ప్రవీణ్ కుమార్, కిరణ్ కుమార్, మందుల చరణ్, చుక్క సాయి తదితరులు పాల్గొని సభ విజయానికి మద్దతు తెలిపారు.

## జాడి ప్రవీణ్ కుమార్ ఆర్.ఇ.ఎఫ్ వైస్-ప్రెసిడెంట్‌గా నియామకం



**హైదరాబాద్ పర్స్ న్యూస్, ఏప్రిల్ 07, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన జాడి ప్రవీణ్ కుమార్ రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఆర్.ఇ.ఎఫ్) లో జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ రాష్ట్ర నాయకత్వం అధికారిక నియామక పత్రాన్ని విడుదల చేసింది. వాంకిడి మండలం కనర్గావ్ గ్రామానికి చెందిన జడి లక్ష్మణ్ కుమారుడైన ప్రవీణ్ కుమార్ సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటూ మంచి పేరు సంపాదించుకున్నారు. ఆయన నియామకం ద్వారా జిల్లాలో సంస్థ మరింత బలోపేతం అవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. సంస్థ తరఫున ఆయనకు ాజ, ాు, దీజ మరియు మైనారిటీ ఉద్యోగుల సంక్షేమం, సాధికారత, హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని బాధ్యతలు అప్పగించబడ్డాయి. ఈ పదవీకాలం రెండు సంవత్సరముల వరకు అమల్లో ఉంటుంది. సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ నాయకత్వ సామర్థ్యంపై పూర్తి నమ్మకం వ్యక్తం చేస్తూ, ఆయన సేవలు సంస్థ అభివృద్ధికి తోడ్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నియామకంపై జిల్లా వ్యాప్తంగా నాయకులు, మిత్రులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## ఆర్టిజన్ కార్మికుల డిమాండ్లను వెంటనే అమలు చేయాలి : ఇంజ మహేష్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర టీవీఏఈ జేఏసీ పిలుపుమేరకు, మంగళవారం ఎన్‌పిడిసిఎల్ వరంగల్ లో, ఆర్టిజన్ కార్మికుల డిమాండ్లను అమలు చేయాలని, భువనగిరి డివిజన్ చైర్మన్ ఇంజ మహేష్ అన్నారు. వరంగల్ లో జరిగిన ధర్నాకు, భువనగిరి నుండి పెద్ద ఎత్తున ఆర్టిజన్ కార్మికులు బయలుదేరి మహాధర్నాలో పాల్గొన్నారు. మా యొక్క డిమాండ్లను నెరవేర్చని యెడల, 08 తేదీ ఉదయం 9 గంటల నుండి పూర్తిగా మెరుపు సమ్మె పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో, డివిజన్ కన్వీనర్, బోట్ల రమేష్, కో కన్వీనర్, ఎడ్ల వెంకటేష్, కో కన్వీనర్ పి హరికృష్ణ డివిజన్ వైస్ ప్రెసిడెంట్, సాగిన రమేష్, బోట్ల నర్సింగరావు, దేశ పాండ్యా బాలకృష్ణ, పిసిఏ, ఏ.విజయలక్ష్మి, బొమ్మ భాస్కర్, ఎం అండ్ పి, టిఆర్ఇ ఎండి అబ్బాస్, బి.నాగరాజు, కే.దయాకర్, కంతి భాస్కర్, దేశ పాండే భరత్ తదితరులు పాల్గొన్నారు

## జోగ్య తండాలో అభివృద్ధి పనులకు శ్రీకారం... సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :**
డోర్నకల్ మండలం జోగ్య తండా గ్రామపంచాయతీలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గ్రామ అభివృద్ధి వేగవంతం చేయడంతో పాటు పేదలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందించడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని కార్యక్రమానికి హాజరైన డాక్టర్ చందావత్ రమేష్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సుమారు పదిహేను లక్షల రూపాయల వ్యయంతో ఉపాధి హామీ పథకం కింద నాలుగు వందల ఐదు మీటర్ల సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. ఈ రహదారి గుగులోత్ మహేందర్ నివాసం నుంచి వైకుంఠధామం వరకు నిర్మించబడనుంది.డాక్టర్ చందావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు, రైతులు తమ వ్యవసాయ పనులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెళ్లేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. గ్రామంలోని సమస్యలను స్వయంగా గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. పంచాయతీ సిబ్బంది సమిష్టిగా పనిచేస్తూ గ్రామాన్ని పరిశుభ్రంగా, అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నారని అన్నారు. సర్పంచ్ నాయకత్వంలో తక్కువ కాలంలోనే గ్రామంలో గణనీయమైన మార్పు కనిపిస్తోందని గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.



సిసి రోడ్డు నిర్మాణంతో రాత్రి సమయంలో కూడా భయం లేకుండా పంట పొలాలకు వెళ్లగలుగుతున్నామని తెలిపారు. అలాగే ట్రాక్టర్లు, ఆటోలు సులభంగా రాకపోకలు సాగించేందుకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రోడ్డు పనులు ప్రారంభమైన వెంటనే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులు జుముకి లాల్ నాయక్, శ్రీకాంత్, ఉప సర్పంచ్ నూర్య, గ్రామ పార్టీ అధ్యక్షులు చందావత్ శివరామ్, గ్రామ కార్యదర్శి ప్రశాంతి పాల్గొన్నారు. అలాగే గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంగోత్ వెంకన్న, గుగులోత్ నారాయణ, చందా, నాన్నకు, బగ్గు, రామ్మూర్తి, యువజన నాయకులు రామ్ నాయక్, పవన్ కళ్యాణ్, చంటి, మొదటి వార్డ్ సభ్యుడు ఆంగోత్ కిషన్, చందావత్ బాలు, లచ్చు, హేమ్లా, వీరన్న, రమేష్, హరియా, మూడవ వార్డ్ సభ్యులు సేవ్రి సామ, వినోద్, నరేష్, తేజవత్ జవహర్లాల్, ఎనిమిదవ వార్డ్ సభ్యుడు తేజవత్ నాగేశ్వరరావు, బానోతు వీరన్న, రమేష్ తదితరులు, నిర్మాణ శాఖ సిబ్బంది రాములు బృందం మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## గుమ్మడిదల సర్వే నెంబర్ 109 రైతులకు వంద గజాల స్థలం ఇవ్వాల్సిందే.!

**అన్నారం రైతుల భూములు లాక్కుంటే ఉద్యమమే..**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**

**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07:**
రైతు ప్రభుత్వం అంటూ ప్రగల్భాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. గుమ్మడిదల, అన్నారం రైతుల విషయంలో పక్షపాత వైఖరిని అవలంబిస్తూ.. వారి పాలిట ఆశనిపాతంగా మారుతోందని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు.గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని సర్వే నంబర్ 109 లో గల 140 మంది రైతులకు సంబంధించిన 160 ఎకరాలను గత సంవత్సరం టి.జి.ఐ.ఐ.సి కి ప్రభుత్వం కేటాయించింది. ఆ సమయంలో నష్టపరిహారంతో పాటు 100 గజాల ఇళ్ల స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చిన.. నేటి వరకు అమలుకావడం లేదంటూ మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రైతులు మంగళవారం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ భూములు సేకరించే సమయంలో అప్పటి కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు భూములు కోల్పోయిన 140 మంది రైతులకు 100 గజాలు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిందేనని అన్నారు. ఇళ్ల స్థలాల కోసం 5 ఎకరాలు సైతం ప్రత్యేకంగా కేటాయించారని రైతులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు.



ఈ అంశంపై జిల్లా కలెక్టర్ తో చర్చించి.. ప్రతి రైతుకి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా అన్నారం పరిధిలోని సర్వేనెంబర్ 261లో 117 మంది పేద రైతులకు సంబంధించిన 117 ఎకరాల అసైన్డ్ భూములను పరిశ్రమలకు కేటాయించే నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, షేక్ హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతిని విధ్వంసం చెస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి...

**బిజెపి నాయకుల డిమాండ్...**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం చల్లూరు గ్రామంలోని 322 సర్వే నెంబర్లో అక్రమంగా క్రషర్ ఏర్పాటు చేసి కొండలను పిండి చేస్తున్న క్రషర్ పనులు నిలిపివేయాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మేకల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం చల్లూరు గ్రామంలో అక్రమంగా క్రషర్ పనులు చేస్తున్నటువంటి క్రషర్ పరిశీలించి ప్రకృతి విధ్వంసం చేసి అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నా వారిపై చర్యలు తీసుకుని వెంటనే పనులు ఆపాలని కోరారు. అనుమతులు ఉన్నాయా లేదో వెంటనే విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర, మండల జనరల్ సెక్రెటరి మెండు భగవాన్ రెడ్డి, మాజీ పాల చైర్మన్ గాండ్ల నరసిశీగరావు, కుమ్మరి లక్ష్మణ్, మాయకోటి రాజు, లక్కాపుల మాధవి తదితరులు పాల్గొన్నారు.



## జార్జిరెడ్డి వర్ధంతి సభలను ఘనంగా జరుపుదాం!

**ఆలేరులో వర్ధంతి పోస్టర్ల ఆవిష్కరణ**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** అలేరు, ఉస్మానియా అరుణతార జార్జి రెడ్డి 54వ వర్ధంతి సభలను ఏప్రిల్ 10 నుండి 14 వరకు వాడవాడన జరపాలని పి.డి.ఎస్.యూ. జిల్లా కార్యదర్శి ఆర్.ఉదయ్, పి.వై. ఎల్. రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యూ. వ్యవస్థాపకులు జార్జిరెడ్డి వర్ధంతి పోస్టర్లను ఆలేరు ప్రభుత్వ ఐ.టీ.ఐ. కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉదయ్, కుమార్ లు మాట్లాడుతూ 70వ దశకంలో ఉస్మానియా యూనివర్సిటీలో ర్యాగింగ్ భూతం విలయ తాండవం చేస్తున్న తరుణంలో, ఉస్మానియా గడ్డపైకి వచ్చిన జార్జిరెడ్డి మనువాద మతోన్మాద గుండాలకు పక్కలో బల్లెంగా మారాడని, ర్యాగింగ్ కి అడ్డు నిలిచి విద్యార్థులని ఐక్యం చేశాడని, పల్లెటూర్ల నుంచి వచ్చే విద్యార్థులను, అణచివేయబడ్డ కులానికి చెందిన విద్యార్థులను కాలేజీలో చదువుకోకుండా తీవ్ర ఇబ్బందులు పెట్టి మానసిక క్షోభకు గురి చేస్తున్న ఏబీవీపీ ఆర్ఎస్ఎస్ గూండాలకు జార్జి రెడ్డి ఎదురు నిలబడి ర్యాగింగ్ కి వ్యతిరేకంగా పోరాడాడని, విద్యార్థులను ఏకం చేసి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థులు పిడిఎస్ అనే విద్యార్థి సంఘాన్ని ఏర్పాటు చేసి, కాలేజీ హాస్టల్ లోని సమస్యలపై పోరాడాడని, విద్యార్థి సంఘ ఎన్నికల్లో పోటీ చేయించి పిడిఎస్ అభ్యర్థులని గెలిపించాడని, జార్జి రెడ్డి కేవలం ఉస్మానియా యూనివర్సిటీకి పరిమితం కాకుండా హైదరాబాదులోని నిరుపేద కుటుంబాలు నివసించే ప్రాంతాలకు వెళ్లి వారి కష్టసుఖాలను తెలుసుకొని, వారి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేశాడని, క్యూబా వియత్నాం పోరాటాల స్ఫూర్తితో నక్సల్ బరీ ప్రేరణతో విద్యార్థుల్లో చైతన్యాన్ని తీసుకొచ్చాడని, పోరాటాలు చేస్తూనే అధ్యయనంపై అధిక దృష్టి పెట్టేవాడని, ఫిజిక్స్ లో గోల్డ్ మెడలిస్టుగా బాక్సింగ్లోనూ ఆటల్లోనూ అన్నిట్లో ముందుండేవాడని, జార్జి రెడ్డి బ్రతికుంటే తమ ఆటలు సాగవని భావించిన ఆర్ఎస్ఎస్ మనువాద గుండాలు 1972 ఏప్రిల్ 14న అతికిరాతకంగా ఆయన్ని హత్య చేశారని, ఆయన మరణం తర్వాత కూడా పిడిఎస్ పి.డి.ఎస్.యు,గా మారి ఇవాళ తెలుగు రాష్టాల్లోనే కాక, దేశంలోని ఎన్నో ప్రాంతాల్లో విస్తరించిందని, జార్జిరెడ్డి స్ఫూర్తితో ఈనాటి విద్యార్థి లోకం తమ సమస్యల పరిష్కారం కోసమే కాకుండా, దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక కర్షక విద్యార్థి వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా పోరాడాలని శివ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు షబ్బీర్, అరవింద్, వినయ్, గణేష్, సిద్ధార్థ్, వంశీకృష్ణ, తరుణ్, రాజు, మల్లేష్, శివ, కిరణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# మరో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎండీర్ ఫౌండేషన్



**పటాన్చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07:** పటాన్చెరు పట్టణంలోని ఒక వర్కింగ్ హాస్టల్‌లో నివాసం ఉంటూ, స్థానిక టిఫిన్ సెంటర్‌లో పనిచేస్తున్న కర్ల సతీష్ (సుమారు 45 సంవత్సరాలు) అనే వ్యక్తి నిన్న రాత్రి గుండె నొప్పితో అకస్మాత్తుగా కన్నుమూశారు. జీవితం మొత్తం కష్టపడుతూ గడిపిన ఆయనకు, చివరి క్షణాల్లో తనవారు ఎవరూ లేకపోవడం ఎంతో బాధాకరం.ఆధార్ కార్డు ఆధారంగా వరంగల్‌కు చెందినవాడని గుర్తించినప్పటికీ, అతనికి సంబంధించిన కుటుంబ సభ్యుల వివరాలు తెలియకపోవడంతో, పటాన్చెరు పోలీసులు వారం రోజులపాటు ఆరా తీశారు. కానీ ఎవరూ ముందుకు రాకపోవడంతో, చివరకు అంత్యక్రియల కోసం ఎండీర్ ఫౌండేషన్‌ను ఆశ్రయించారు.మనిషికి చివరి వీడ్కోలు కూడా ఎంతో గౌరవప్రదంగా ఉండాలని భావించిన ఎండీర్ ఫౌండేషన్ సభ్యులు, అతడిని తమ కుటుంబ సభ్యుడిగా భావించి, అన్ని కార్యక్రమాలను నిర్వహించి, గౌరవంతో అంత్యక్రియలు పూర్తి చేశారు. మనుషుల మధ్య సంబంధాలు కనుమరుగవుతున్న ఈ రోజుల్లో, ఇలాంటి సేవా కార్యక్రమాలు మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం. “తనవారు లేకపోయినా, మనవాళ్లు ఉన్నారు” అని మరోసారి చాటిచెప్పిన ఎండీర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం. ఇలాంటి మహోన్నత సేవ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు, సభ్యులు మనోజ్, ఆరిఫ్, ఖాజా సమాజానికి ప్రేరణగా నిలచారు.

# అవార్డు గ్రహీతలు తమ విధులను ఉత్సాహంతో నిర్వహించాలి

### ప్రపంచ ఆరోగ్య దినోత్సవం లో పాల్గొన్న కలెక్టర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** పాల్వంచ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి సకాలంలో చికిత్స అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాలని తెలిపారు. అదేవిధంగా అవార్డు గ్రహీతలు తమ విధులను మరింత ఉత్సాహంతో నిర్వహించాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను అందజేయడం జరిగింది. అంతేకాకుండా ఉన్నత విద్య కోసం వెళ్లుతున్న వైద్యాధికారులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ స్పందన, డాక్టర్ తేజశ్రీ, డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ మధువర్ణ, డాక్టర్ ప్రతాప్, డాక్టర్ దినేష్, డాక్టర్ రాకేష్, డాక్టర్ హరీష్, సూపర్వైజర్లు, ఆశా వర్కర్లు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# బోడాసామ్యతండలో తాగునీటి సమస్యకు చెక్... వేగంగా స్పందించిన సర్పంచ్ శంకర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** డోర్నకల్ మండలం కస్నాతండా గ్రామపంచాయతీ పరిధిలోని బోడాసామ్యతండలో తాగునీటి కొరత నెలకొనడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బోరింగ్ ద్వారా నీటి సరఫరా నిలిచిపోయిందని సమాచారం అందుకున్న వెంటనే గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ శంకర్ నాయక్ స్పందించారు. సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించి, బోరింగ్‌కు అవసరమైన మరమ్మతులు తక్షణమే చేపట్టించారు. పనుల్లో భాగంగా బోరింగ్‌లో కొత్త పైపులు అమర్చించి, నీటి సరఫరాను తిరిగి పునరుద్ధరించారు. దీంతో గ్రామంలో మళ్లీ తాగునీరు అందుబాటులోకి రావడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు సమస్యను త్వరగా పరిష్కరించిన సర్పంచ్‌పై అభినందనలు వ్యక్తం చేశారు.

# ఘనంగా కో-ఆప్షన్ నామినేషన్ దాఖలు చేసిన శీలం భాగ్యలక్ష్మి శ్రీనివాస్

### ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ నాయకత్వంపై నమ్మకం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :** డోర్నకల్ మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం ఉత్సాహంగా మారింది. కో-ఆప్షన్ సభ్యురాలి పదవికి మాజీ కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి శ్రీనివాస్ మంగళవారం తన నామినేషన్‌ను ఘనంగా దాఖలు చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుమేర్ చంద్ జైన్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నినాదాలు, హర్షధ్వానాల మధ్య ఆమె అధికారులకు నామినేషన్ పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ ఆశీస్సులు, మార్గదర్శకత్వంతోనే తాను ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. పార్టీకి నిబద్ధతతో పని చేస్తున్న సీనియర్ నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తాము నిరంతరం శ్రమిస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే నాయకుడిగా పేరు సంపాదించారని చెప్పారు. కష్టపడే వారికి అవకాశాలు కల్పిస్తూ, పార్టీని గ్రామస్థాయిలో బలపరిచే దిశగా ఆయన తీసుకుంటున్న చర్యలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఆయన నాయకత్వంలో డోర్నకల్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, దాసరి నాని యాదవ్, రెడ్డబోయిన శంకర్, మహేష్, కిట్టు, కాసిం, వీరస్వామి, ప్రవీణ్, ఎడమకంటి రవి, వాజిత్ పాషా, రజాలి, చొక్కా రావు, జరుపుల రాము, నందా నాయక్, సంజీవ, బుట్టి విజయ్, వెంకటేష్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్ చెరు, హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07 :** పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తన నివాసంలో స్వయంగా అందజేశారు. మొత్తం 18 మంది లబ్ధిదారులకు రూ. 7,29,000 మొత్తాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమం స్థానిక నాయకులు మరియు ప్రజల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అవసరమైన కుటుంబాలకు, ముఖ్యంగా వైద్య అత్యవసర పరిస్థితుల్లో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం చేరేలా కృషి చేస్తామని, ప్రజల సంక్షేమం తమకు ముఖ్యమని ఆయన హామీ ఇచ్చారు. లబ్ధిదారులు తమకు అందిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు

# అదనపు కలెక్టర్ భాస్కర్ రావు ని కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** మంగళవారం రోజు ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్నీ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి జిల్లా అదనపు కలెక్టర్ తమ సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిఎం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** కొత్తగూడెం ఏరియా ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ఏరియాలోని జీఎం కార్యాలయం నందు, కొత్తగూడెం ఏరియా హెల్త్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినవి.ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం శాలేంరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని మొదటి ప్రాధాన్యంగా తీసుకొని, మంచి ఆహారం, వ్యాయామం, పరిశుభ్రతను అలవాటుగా మార్చుకుంటేనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని,ఆరోగ్యం బాగుంటేనే సంస్థ బాగుంటుందని సూచించారు.ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత కుమారి మాట్లాడుతూ, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి పోషకాహారం తీసుకోవాలని, నిత్యం వ్యాయామం చేయడం, సమయానికి నిద్రపోవడం వంటి మంచి అలవాట్లు పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలేం రాజు, ఎస్.ఓ. టు జీఎం కోటి రెడ్డి , ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్‌రావు ,ఏజీఎం (ఫైనాన్స్ ) బీభత్సా ,ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత కుమారి , రుద్రంపూర్ డిస్పెన్సరీ సూపరింటెండెంట్ డాక్టర్ పరశురామ్, ఇతర అధికారులు, జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రం ఏదైనా సేవే తన మార్గం అంటున్న గోనెల యువ కిరణం

### ముగ్గురు బాలికల జీవితాల్లో కొత్త వెలుగు నింపి, కలెక్టర్ చే అభినందనలు అందుకున్న గోనెల నాని



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** మానవత్వం ఇంకా బ్రతికే ఉందని మరోసారి నిరూపించారు గోనెల నాని. సమాజంలో ఎవరూ పట్టించుకోని ముగ్గురు అనాథ బాలికలకు అండగా నిలిచి, వారి జీవితాల్లో ఆశాకిరణంగా మారారు. తల్లి మరణం, తండ్రి నిర్లక్ష్యం కారణంగా దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న ఆ ముగ్గురు బాలికలను గుర్తించిన నాని, వారి దయనీయ పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. క్షణం ఆలస్యం చేయకుండా స్పందించి, వారిని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యను వివరించారు.ఈ ఘటనపై వెంటనే స్పందించిన అధికారులు బాలికలకు తక్షణ భద్రత, ఆశ్రయం కల్పించేందుకు చర్యలు చేపట్టారు. గోనెల నాని చూపిన మానవత్వానికి జిల్లా కలెక్టర్ ప్రశంసలు కురిపించారు.సేవా దృక్పథంతో ముందుకు వచ్చి అనాథల జీవితాల్లో వెలుగులు నింపిన గోనెల నాని చర్యలు ప్రజల నుంచి విస్తృతంగా ప్రశంసలు అందుకుంటున్నాయి. సమాజానికి ఆదర్శంగా నిలిచిన ఈ ఘటన, మానవత్వం ఇంకా సజీవంగా ఉందని మరోసారి తెలియజేస్తోంది.

# వెంకట్రావుపేట్ గ్రామపంచాయతీ పరిశీలన.. అభివృద్ధి పనులపై ఆదేశాల



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-టి మండలం వెంకట్రావుపేట్ గ్రామపంచాయతీని ఎంపీడీవో సత్యనారాయణ పరిశీలించారు. గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించి మొక్కలకు ప్రతిరోజూ నీరు పట్టి మొక్కలకు హాని జరగకుండా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులు పనులను త్వరగా పూర్తి చేయాలని ప్రోత్సహించారు. అలాగే గ్రామంలో చెత్తా నిలకడగా చేయకుండా గ్రామంలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు

# ఇసుక ధరలు తగ్గించాలని... ట్రాక్టర్ యజమానుల సమస్యలపై వినతి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 7, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి::** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇసుక డీడీ ధరలు తగ్గించాలని ఆసిఫాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ డిమాండ్ చేశారు. ట్రాక్టర్ యజమానుల సమస్యలపై ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మంచిర్యాల జిల్లాలో రూ.400 ఉండగా, ఆసిఫాబాద్‌లో రూ.775 వసూలు చేయడం అన్యాయమన్నారు. డీజిల్ ధరల పెరుగుదలతో ట్రాక్టర్ యజమానులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణంలో ఇసుక బజార్ ఏర్పాటు చేయాలని, నిబంధనలపై స్పష్టత వచ్చే వరకు జరిమానాలు విధించవద్దని కోరారు. సమస్యలపై పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం... నలుగురు నిందితుల అరెస్ట్

**అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం**

**జిల్లా ఎస్పీ నితికా పంత్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** ఆసిఫాబాద్ జిల్లా ప్రభుత్వానికి చెందాల్సిన ధాన్యాన్ని దుర్వినియోగం చేసిన కేసులో సిర్పూర్-టి మండలం వెంకటరావుపేటకు చెందిన శ్రీ సాయి బాలాజీ అగ్రోటెక్ రైస్ మిల్ యజమానులను పోలీసులు అరెస్ట్ చేశారు. రేణిగుంట్ల పద్మజ, బుద్ద మాధురి, రేణిగుంట్ల శివకుమార్, బుద్ద మనీష్‌ను సోమవారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపించారు.రబీ 2023--24 సీజన్‌కు సంబంధించిన సుమారు 1825 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వానికి అందించాల్సి ఉండగా, దాన్ని దుర్వినియోగం చేసినట్లు విచారణలో తేలింది. ఫైన్, వడ్డీతో కలిపి రూ.6.91 కోట్ల విలువైన ధాన్యాన్ని అక్రమంగా విక్రయించి సుమారు రూ.3.8 కోట్లు సంపాదించినట్లు పోలీసులు తెలిపారు.అదనంగా రూ.7.51 కోట్ల నకిలీ బ్యాంక్ గ్యారంటీ కేసులో కూడా వీరే ప్రధాన నిందితులుగా ఉన్నట్లు వెల్లడించారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# బస్తీదాఖానలో వైద్య సదుపాయం ప్రజలందరూ వినియోగించుకోవాలి.. మున్సిపల్ చైర్మన్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడ బస్తీ దాఖాన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ తంగళ్ళ పల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ వైద్య సదుపాయం ఉపయోగించుకోవాలని కోరారు ఈ సందర్భంగా చైర్మన్ తంగళ్ళ పల్లి శ్రీవాణి రవికుమార్ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పాశం అమర్ నాథ్, ఎండీ యాస్మిన్, వైద్య సిబ్బంది, వార్డు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# మళ్లీ ఊపందుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం

**గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ**

**1/70 లో అక్రమ వెంచర్లు**

**ప్లాట్ ఫర్ సేల్ బోర్డుతో అమాయకులకు ఎరా?**

**చుంచుపల్లి తండాలో పట్టించుకోని అధికారులు.**

**వెంచర్లలో ముగ్గులు పోసిన ప్లాట్లు కొంటె తప్పవు తిప్పలు**

**ప్లాట్లు కొనుగోలు చేసిన అమ్మిన పంచాయరాజ్ చట్టం 2018 ప్రకారం శిక్ష అర్హులు**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండ గ్రామపంచాయతీలో అక్రమ వెంచర్లు వేసి అమాయకుల జేబులు కాళీ చేస్తున్నారు. చుంచుపల్లి మండలంలో అనేక అక్రమ వెంచర్లు అక్రమ నిర్మాణాలు ఊపొందుకున్నాయి. అధికారులు స్పందించి ఎటువంటి కొనుగోలు చేయవద్దని పంచాయతీరాజ్ 2018 ప్రకారం శిక్ష అర్హులు అవుతారని ప్లెక్సీలు ఏర్పాటు చేసిన పంచాయతీ సిబ్బంది. కానీ ప్లెక్సీ ఎక్కడ ఇప్పుడు ఉండదు. అధికారులతో మాకేంటి మాకు నచ్చింది మేము చేసుకుంటాం అన్న రీతిలో చెలరేగిపోతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు. ఇంతతంగం జరుగుతున్న అధికారులకు తెలవకుండా ఉంటుందా అని సందేహం వెలిబుచ్చుతున్న ప్రజలు. పంచాయతీ అధికారులు పెట్టిన ప్లెక్సీలను తీసివేసి మరల రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని కొనసాగిస్తున్న వ్యాపారులు. వెంచర్లలో ప్లాట్లుగా విభజించి అమాయకులకు ప్లాట్లు అంటగడుతున్న ఒక అధికార కూడా కన్నెత్తి చూడకపోవడం చూస్తుంటే ఇదంతా అధికారుల కనుసన్నంలోనే జరుగుతుందా అనే సందేహం కలుగుతోంది.వ్యవసాయ భూములలో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా పంట పొలాలను. చదును చేసి ప్లాట్లుగా మార్చి రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. చుంచుపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో గతంలో కొత్తగూడెం ఎమ్మెల్యేగా జలగం వెంకట్రావు ఉన్నప్పుడు ఐటిఐ భవన నిర్మాణం జరిగింది. దానికి సంబంధించినా ప్రభుత్వ స్థలాన్ని కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారని ఆరోపణలు ఉన్నాయి. గిరిజన ప్రాంతంలో కొనుగోలు చేసిన వారే అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి అందరూ గమనిస్తూనే ఉన్నారు. గిరిజనులే రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కొనసాగిస్తూ గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తూవ్యాపారాలు కొనసాగిస్తున్నారు. చుంచుపల్లి మండలంలో ఎక్కడ చూసినా భూతగాదాలతో నిత్యము పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరుగుతూనే ఉంటారు దానికి కారణం ఇటువంటి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు. ఎవరికి నచ్చిన తీరుగా వాళ్ల ప్లాట్లుగా చేసి అమ్ముకుంటారు.




తర్వాత కొన్నవాళ్లు అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఎన్నో ఈ మండలంలో జరుగుతున్నాయి. అమాయక ప్రజలను మోసం చేస్తూ అనుమతులు లేని వెంచర్లు వేస్తున్న వ్యాపారస్తులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు. ప్లాట్లు కొనడానికి ఎన్నో మాయమాటలు చెప్పి అమాయకులకు అమ్మిన తర్వాత కొన్నవారికి పట్టపగలే చుక్కలు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అధికారులు ఈ అక్రమ వెంచర్లను వేసే వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. చుంచుపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 24 లో వేసిన అక్రమ లేఅవుట్లు వెంచర్లు గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా వేసినవి ఎవరైనా కొనుగోలు చేసిన విక్రయించిన ఎటువంటి నిర్మాణాలు చేపట్టిన పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలియచేసినప్పటికీ అవేవీ పట్టించుకోకుండా అక్రమ వెంచర్లు వేసి అనుమతులు లేని ప్లాట్లు అమాయకులకు అంట కడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంచర్లలో ఉన్న ప్లాట్లుగా వేసిన వాటిని ఆనవాళ్లు లేకుండా తీసివేయాలని కోరుతున్న ప్రజలు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న డి.ఎం హెచ్ ఓ. డా. తుకారాం రాథోడ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజ పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలోని భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బూర్గంపాడు మండలంలో నిర్వహించిన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ సక్రియంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కేజీబీవీ బాలికల పాఠశాల ఆధ్వర్యంలో, పిహెచ్‌సీ ఎం.పి. బంజారా ఆరోగ్య సిబ్బందితో కలిసి నిర్వహించారు. ర్యాలీ కేజీబీవీ పాఠశాల ప్రాంగణం నుండి ప్రారంభమై బూర్గంపాడు బస్టాండ్ వరకు సాగింది. ఈ ర్యాలీలో విద్యార్థులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యం శ్రేయస్సుపై అవగాహన నినాదాలు చేశారు.అనంతరం పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేయగా, డీఎంఅండ్‌హెచ్‌ఓ డా. తుకారాం రాథోడ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆరోగ్య సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన ఆరోగ్య అవగాహన యొక్క ప్రాముఖ్యతను వివరించి, ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ థీమ్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.తుకారాం రాథోడ్ డీఎంఅండ్‌హెచ్‌ఓ.డా. నవీన్ మెడికల్ ఆఫీసర్, పిహెచ్‌సీ ఎం.పి. బంజారా, మోహన్ డీపీఎంఓ ఎం.పి.హెచ్.ఈ.ఓ రవి, ఏఎన్‌ఎంలు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి, డీఎంఅండ్‌హెచ్‌ఓ డా. తుకారాం రాథోడ్, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఎం. శ్రీధర్ తో కలిసి భద్రాచలం డై. డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో 7 ఉపకేంద్రాల ఆశా కార్యకర్తల కోసం నిర్వహించిన ఆశా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఆశా కార్యకర్తల రికార్డులను పరిశీలించి, వారి పనితీరు సాధనలపై అభిప్రాయాలను సేకరించారు. ముఖ్యంగా క్రింది అంశాలపై సమీక్ష నిర్వహించారు.గర్భిణీ మహిళల నమోదుఅధిక ప్రమాద గర్భధారణల గుర్తింపు నిర్వహణ ప్రారంభ దశలో ఏ ఎన్ సీ నమోదు మెరుగుదల ఈ





కార్యక్రమంలో డా. తుకారాం రాథోడ్ డీఎం అండ్ హెచ్‌ఓ, డా. ఎం. శ్రీధర్ డై. డీఎంఅండ్‌హెచ్‌ఓ, డా. శరత్ ఎం.ఓ, ఆర్బీఎస్కే), సూపర్వైజర్లు, ఏఎన్‌ఎంలు, ఎంఫిహెచ్‌ఏలు, ఎం.పి.హెచ్.ఈ.ఓ గోండి వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్తలు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయం పేరు సరిగా కనిపించకపోవడంపై విమర్శలు

**నిర్లక్ష్యంపై ప్రశ్నలు... అధికారుల నిర్లక్ష్యమా?**
**బోర్డు రాపించడానికి నిధులు లేవా?**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 7, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి::**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి పేరు బోర్డు కనిపించకపోవడం స్థానికుల్లో అసంతృప్తికి దారితీసింది. ప్రధాన ప్రభుత్వ కార్యాలయానికి గుర్తింపు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
కార్యాలయ భవనంపై పేరు రాయకపోవడం అధికారుల నిర్లక్ష్యమా?, లేక పెయింటింగ్‌కు నిధుల లేవా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. చిన్నపాటి పనైనా పూర్తి చేయకపోవడం పరిపాలనా లోపాలను సూచిస్తోందని స్థానికులు విమర్శిస్తున్నారు.సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాలకు స్పష్టమైన పేరు బోర్డులు, సూచికలు ఉండాలి. ఇవి ప్రజలకు సేవలు పొందడంలో సులభత కల్పిస్తాయి. కానీ కౌటాలలో ఈ ప్రాథమిక అంశం లేకపోవడం గమనార్హం. ఇలాంటి పరిస్థితులు ఇతర ప్రాంతాల్లో కూడా వెలుగులోకి వచ్చిన సందర్భాలు ఉన్నాయి. స్థానిక సంస్థల నిర్వహణలో పర్యవేక్షణ లోపాలు ఉంటే ఇలాంటి చిన్న సమస్యలు పెద్ద అసౌకర్యాలుగా మారుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. కౌటాల మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి తక్షణమే పేరు బోర్డు ఏర్పాటు చేసి, ప్రాథమిక సదుపాయాలను మెరుగుపరచాలని మండల వాసులు కోరుతున్నారు. అధికారులు స్పందించి



సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

# రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసుల ప్రత్యేక చర్యలు

**నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో సమీక్ష సమావేశం**

**ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్‌ల గుర్తింపు, సైన్ బోర్డుల ఏర్పాటు పై దృష్టి**

**ట్రాఫిక్ నిబంధనలు పాటించి, సురక్షితంగా ప్రయాణించాలని ప్రజలకు విజ్ఞప్తి**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులతో మునిపల్లి టోల్ ప్లాజా వద్ద సమీక్ష సమావేశం నిర్వహించి, జాతీయ రహదారులపై చోటుచేసుకుంటున్న ప్రమాదాలపై సమగ్రంగా చర్చించారు. ప్రమాదాలకు అధికంగా జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి, ఆ ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు (సైన్ బోర్డులు), స్పీడ్ లిమిట్ సూచనలు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు ఇంజనీరింగ్ లో లోపాలు ఉన్నట్లయితే మరమత్తులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌ను నివారించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై జాగ్రత్తలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా మేనేజర్ శివ ప్రకాష్, ఇండిపెండెంట్ ఇంజనీర్ సంజోగ్ డోంగ్రే, దక్కని టోల్వేస్ ప్రైవేట్ లిమిటెట్ ప్రాజెక్ట్ హెడ్



ప్రవీణ్ దూబే, ఐఐటి రోడ్డు ఇంజనీరింగ్ ఎక్సపర్ట్ దిగ్విజయ్, సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, ఇన్స్పెక్టవర్స్ వెంకటేశ్, రామకృష్ణ రెడ్డి, శివలింగం, సుమన్ కుమార్, ఎస్పీ లు రాజేష్ నాయక్, వినయ్, కాశినాథ్, రాజేందర్ రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండలో అక్రమ వెంచర్...పట్టించుకోని అధికారులు

**అమ్ముకోవడానికి అర్హత ఉండదు కట్టుకోవడానికి అనుమతులు ఉండవు**

**గిరిజన చట్టాలను కాలరాస్తూ హైవే పక్కనే వెంచర్లు**

**అధికారుల కనుసన్నల్లోనే వెంచర్లు వేస్తున్నారా ?**

**అధికారుల కంట ఇప్పటివరకు పడలేదంటారా ?**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం చంద్రుగొండ పంచాయతీ పరిధిలో చంద్రుగొండ నుండి కొత్తగూడెం వెళ్లే నేషనల్ హైవే రోడ్డుని ఆనుకొని పెట్రోల్ బంక్ ప్రక్కన గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ వెంచర్లు వెలిశాయి. నిత్యము అధికారులు ఈ రోడ్డు వెంటనే అటు ఇటు వెళుతుంటారు కానీ ఏ అధికారి కంట ఈ అక్రమ వెంచర్ల బాగోతం కనిపించలేదా ? లేక అధికారులకు తెలిసి ఈ అక్రమ వెంచర్లు వేస్తున్నారా అనే సందేహం తో ప్రజలు సందేహ పడుతున్నారు. 1/70 యాక్ట్ లో వెంచర్లు వేయడానికి ఎటువంటి అనుమతులు ఉండవు అయినప్పటికీ గత కొన్ని రోజులుగా ట్రాక్టర్ల ద్వారా వందల ట్రిప్పుల మట్టి పట్టపగలే అక్రమ వెంచర్లలో పోసి జెసిబి లతో చదును చేస్తున్న పంచాయతీ అధికారులకు గానీ మండల అధికారులు కానీ కనిపించలేదంటారా లేక ఇంకేమైనా జరిగి ఉంటుందా? వందల ట్రిప్పుల మట్టి వెంచర్లలో పోసి రోడ్లు తయారుచేసి ప్లాట్లుగా విభజించి అమ్ముతున్న ఏ ఒక్క అధికారికీ కూడా కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది. చంద్రుగొండలో మట్టి వ్యాపారం జోరుగా కొనసాగుతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోరు అనే గుసగుసలు లేకపోలేదు. ఫిర్యాదులు అందినప్పటికీ రెవెన్యూ శాఖ వారు ఎటువంటి చర్యలు తీసుకోరు.. అక్రమ మట్టి వ్యాపారులకు రెవెన్యూ శాఖకు సంబంధాలు బలంగానే ఉన్నాయి అనడంలో ఎటువంటి సందేహమే లేదు. దానికి ఉదాహరణ పట్టా పగలు వందల ట్రాక్టర్లతో మట్టిని హైవే రోడ్డు పక్కనే పోసి గిరిజన చట్టాలను తుంగల తొక్కుతూ అక్రమ వెంచర్లు వేసి ప్లాట్లుగా విభజించి సొమ్ము చేసుకుంటున్నా



అధికారులకు ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తుండడం అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోతుంది. గత నెల రోజుల క్రితం నుండి ఈ తంతాంగం అంతా జరుగుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొంటే కొనేవారికి తప్పవు ఇబ్బందులు. ప్లాట్ కొన్నాక ఇల్లు కట్టుకుందామశీటే అనుమతులు ఉండవు కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు మాత్రం అన్ని అనుమతులు ఉన్నాయంటూ మాయమాటలు చెప్పి ఫ్లాట్లను అమాయక ప్రజలకు అంటగడుతున్నారు. ఒకసారి రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబంధహస్తాల్లో చిక్కుకున్నామ్మా అంతే సంగతులు డబ్బు తిరిగి రాదు ఫ్లాట్ కూడా తిరిగి రాదు. అమ్ముకోవడానికి అర్హత ఉండదు కట్టుకోవడానికి అనుమతులు ఉండవు మోసపోకుండా ప్రజలను కాపాడాల్సిన అధికారులు మాకు ఏమీ తెలవదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనవద్దని కొంటె ఎటువంటి ఇబ్బందులు తలెత్తుతాయో ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉన్నది. ఎంతో కష్టపడి పైసా పైసాక్కరీడ పెట్టుకుని ఫ్లాట్ కొనుక్కొని ఇల్లు కట్టుకుందాం అనుకున్న వారి ఆనందం కాస్త బూడిదల పోసిన పన్నీరుగా మిగిలిపోతుంది. కావున అధికారులు వెంటనే స్పందించి అక్రమ వెంచర్లలో ఫ్లాట్లు కొనవద్దని పేపర్ ద్వారా ప్రకటన ఇవ్వాలని కోరుతున్న ప్రజలు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి

**ఆత్మీయ భరోసా కింద 12000 రూపాయలు ప్రభుత్వం వెంటనే అందించాలి**

**ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ డిమాండ్**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం, బసంతి నగర్ గ్రామం నెం. 7లో ఉపాధి హామీ కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ. 12,000 ఆర్థిక సహాయం ప్రభుత్వం వెంటనే అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కూలీలకు తాగునీరు, విశ్రాంతి స్థలాలు, ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. గత మూడు నెలలుగా ఫీల్డ్ అసిస్టెంట్లకు బకాయి ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని, ప్రస్తుతం అమలులో ఉన్న రెండు పూటల ఫోటో సిస్టంను రద్దు చేయాలని ఆయన సూచించారు. ఈ ఫోటో సిస్టం కారణంగా అనేక మంది కూలీలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లు అధికారికంగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించకపోతే



ఆందోళనలు తీవ్రం చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధి కూలీలు మరియు బోడుకర్ హనీ రాజేందర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.


# మారుమూల ప్రాంతాలలో సైతం మెరుగైన ఆరోగ్య వైద్య సేవలు:జిల్లా కలెక్టర్ కె.హరిత

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని మారుమూల ప్రాంతాలలో సైతం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ శాసనసభ్యులు కోవ లక్ష్మి, సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. సుబోధ్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగాన్ని మరింత పటిష్టం చేసేందుకు ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె, పట్టణ దవాఖానాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజా సంక్షేమం కోసం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కాగజ్ నగర్ పట్టణంలో చేపట్టిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి సెప్టెంబర్ నెలలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 14 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల వయసు గల పిల్లలకు హెచ్ పి వి టీకా అందించడం జరుగుతుందని, నవజాత శిశువు నుండి పిల్లలకు సకాలంలో టీకాలు అందించి వారి ఆరోగ్యం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సరైన పోషక ఆహారాలు అందించి పిల్లల ఎదుగుదలకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్యులు, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తల ప్రజలకు పారిశుధ్యం పై అవగాహన కల్పించి వారి ఆరోగ్య దృష్ట్యా పాటించవలసిన




జాగ్రత్తలను వివరించడం జరుగుతుందని తెలిపారు. వైద్యవృత్తి సవాళ్లతో కూడుకుందని, వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని, విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. వైద్య రంగంలో వివిధ విభాగాలలో పని చేస్తున్న సిబ్బంది సమన్వయంతో ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో పొరుగు సేవలు, ఒప్పంద పద్ధతిన ప్రొఫెసర్లను తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు దయాలసిస్ సేవలు అందించేందుకు తగిన పరికరాలు, సిబ్బంది సమకూర్చడం జరిగిందని తెలిపారు. అసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది గ్రామస్థాయిలో సేవలు అందించాలని తెలిపారు. జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని, గిరిజన గ్రామాలలో వైద్య సేవలను అందుబాటులో ఉంచే విధంగా కార్యాచరణ అమలు చేయాలని, పిల్లలు, ప్రజలు సకాలంలో తీసుకోవలసిన పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఇప్ప పువ్వు లడ్డు, అంతర పంటలను సాగు చేసి పోషక విలువలు కలిగిన పంట ఉత్పత్తులను అందుబాటులో ఉంచేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటుచేసి సేవలు అందించడం జరుగుతుందని, కుటుంబ నియంత్రణపై మారుమూల ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం చేసేందుకు ప్రత్యేక వైద్య నిపుణులు నియమించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# నాగ్‌పూర్‌లో భారీ ఉగ్ర కుట్ర భగ్నం.. ఆర్.ఎస్.ఎస్ హెడ్‌క్వార్టర్స్ వద్ద పేలుడు పదార్థాల డంప్ లభ్యం




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, క్రైమ్ డెస్క్:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో భారీ ఎత్తున పేలుడు పదార్థాలు లభించడం ఒక్కసారిగా కలకలం రేపింది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రధాన కార్యాలయానికి సమీపంలో ఈ పదార్థాలు దొరకడంతో పోలీసులు, భద్రతా సంస్థలు హై అలర్ట్ ప్రకటించాయి. నాగ్‌పూర్ పోలీసులకు అందిన ముందస్తు సమాచారం మేరకు నగరంలోని కీలక ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఆర్‌ఎస్‌ఎస్ హెడ్‌క్వార్టర్స్‌కు కూతవేటు దూరంలో అనుమానాస్పద స్థితిలో ఏర్పాటు చేసి డంప్‌లో పేలుడు పదార్థాలను పోలీసులు గుర్తించారు. అందులో 15 జిలెటిన్ స్టిక్స్, 50 డిటోనేటర్లు 8 కనెక్టర్లు ఉన్నాయి. ఈ మేరకు వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు, వెంటనే బాంబు డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ కు సమాచారం అందించారు.

**రంగంలోకి బాంబు స్క్వాడ్, ఫోరెన్సిక్ టీమ్స్.."**

అనంతరం ఘటనా స్థలానికి చేరుకున్న బాంబు స్క్వాడ్ ఆ పదార్థాలను నిర్వీర్యం చేసే ప్రక్రియను చేపట్టింది. అదేవిధంగా, ఫోరెన్సిక్ నిపుణులు అక్కడి నమూనాలను సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. ఈ పేలుడు పదార్థాలు ఎక్కడి నుంచి వచ్చాయి? వీటిని ఇక్కడ ఎవరు ఉంచారు? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం సమీపంలో ఈ పరిణామం చోటుచేసుకోవడంతో నాగ్‌పూర్ వ్యాప్తంగా భారీగా పోలీసు బలగాలను మోహరించారు. నగరంలోని ప్రధాన కూడళ్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో తనిఖీలను ముమ్మరం చేశారు. ఇది ఏదైనా కుట్రలో భాగమా లేక పొరపాటున అక్కడకు చేరాయా అన్నది తేలాల్సి ఉంది. ప్రస్తుతం నాగ్‌పూర్ పోలీసులు ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి సహిత శివాలయ పునర్నిర్మాణ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం రఘునాథపురం గ్రామ శివాలయంలో నిర్వహించిన సమావేశంలో శ్రీ సీతారామచంద్ర స్వామి సహిత శివాలయ పునర్నిర్మాణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ గౌరవ అధ్యక్షులు గా కల్లూరు మాధవరెడ్డి అధ్యక్షులుగా గౌరవ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ ని ఉపాధ్యక్షులుగా బొద్దుల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి శ్రీధర్ కోశాధికారి కటకం చిన్న వెంకటేష్ కార్యదర్శి పొట్టబత్తిని మల్లికార్జున్ సహాయ కార్యదర్శి కీసరి వెంకటేష్ గౌడ్, లోక శ్రీశైలం గౌరవ సలహాదారుడు శనిగల చంద్రశేఖర్ శర్మ సలహాదారులు చింతపండు శ్రీధర్ కానుగంటి శ్రీనివాస్ రెడ్డి ధర్మకర్తలుగా కలకుంట్ల పోచయ్య కుందనపల్లి నరసింహులు బత్తేమ్ సిద్ధిరాములు బందెల యాదగిరి కటకం నాగభూషణం ఎక్స్ అఫీషియో సభ్యులుగా కటకం రమేష్, మిట్ట వేణు గౌడ్, గంగ నాగభూషణం, మ్యాక ఐలయ్య, వడ్లకొండ రమేష్ ని ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక అనంతరం కమిటీ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ మాట్లాడుతూ అతి త్వరలోనే గ్రామ ప్రజల సహకారంతో గుడి పునర్నిర్మానాన్ని చేపడతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న గౌరాయపల్లి సర్పంచ్ బోగ లక్ష్మీనారాయణ, వార్డ్ మెంబర్లు ఎర్ర మల్లేష్, తుంగ అక్షయ్ కుమార్, తుంగ సతీష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బాలరాజు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం, చింతపండు శ్రీనివాస్, నల్ల అశోక్, చెన్న నర్సింగరావు, బిజ్జాల ఈశ్వర్, బత్తిని బలరాం, బత్తిని పరమేష్, బత్తెం కనకరాజు, పిట్టల వెంకటేష్, బత్తెం నాగరాజు, సంగిశెట్టి అనిల్, కటకం పృధ్వీరాజ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వీపర్ బుచ్చి రాములు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామస్తులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం జాల గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ స్వీపర్ కేశపురం బుచ్చి రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సీఐ రాంసింగ్ పెద్ద కూతురు అల్లుడు ఠాకూర్ కవిత గోపాల్ సింగ్ మృతుడి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి రూ. 25 వేలు అందజేశారు. ఠాకూర్ నారాయణ సింగ్, ఠాకూర్ శంకర్ సింగ్ కుటుంబ సభ్యులు రూ 25 వేలు అందజేశారు. మృతుడి దశదినకర్మ ఖర్చుల కోసం సీఐ రాంసింగ్ చిన్న కూతురు మమత మధుసూదన్ దంపతులు రూ. 30 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంధమల్ల నవనీత నర్సింలు, ఠాకూర్ నర్సింగ్ బాన్సింగ్, దొబ్బల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో ప్లాస్టిక్ రహితంలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** గ్రామాలలో ప్లాస్టిక్ రహిత సమాజం, పారిశుధ్యం, గ్రీనరీ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని టిఓటి రేకులపల్లి భాస్కర్ రెడ్డి అన్నారు. రాజపేట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వార్డు సభ్యుల రెండవ బ్యాచ్ రెండో రోజు శిక్షణ అందించిన టిఓటి భాస్కర్ రెడ్డి, వార్డు సభ్యుల బాధ్యతలు హక్కులను వివరించారు. ఎంపీడీవో నాగవేణి ఎంపిఓ ఆవుల కిషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.



## మర్రిగూడెంలో డిహెచ్పిఎస్ గ్రామశాఖ కమిటీ ఏర్పాటు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండలం మర్రిగూడెం గ్రామంలో మంగళవారం నాతకాని కిష్టమ్మ ఆద్యక్షతన జరిగింది. డి.హెచ్.పి.ఎస్. గ్రామ శాఖ కమిటీ ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు ఇంజ హేమలత, జిల్లా సమితి సభ్యురాలు మాధురి, భాగ్యమ్మ కమిటీ ఏర్పాటు జరిగింది. రాజ్యాంగాన్ని కాపాడుకుందామని, సామాజిక న్యాయం కోసం పోరాటాలు నిర్వహించాలని, ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ అమలుకై డిహెచ్పిఎస్ పోరాడుతుందని జిల్లా అధ్యక్షురాలు ఇంజ హేమలత తెలిపారు. ఈ నూతన కమిటీలో ఎన్నికైన అధ్యక్షురాలు జి.యాదమ్మ కార్యదర్శి ఎన్.లక్ష్మి ఉపాధ్యక్షురాలు, ఎస్.లక్ష్మి కోశాధికారి బి.పద్మ లను అభినందించారు

## హెల్త్ క్యాంప్ ప్రారంభిస్తున్న సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజపేట మండలం బొందుగుల గ్రామంలో హెల్త్ క్యాంప్ జరిగింది. ఈ క్యాంపు ను గ్రామ సర్పంచ్ పయ్యావుల ఎల్లయ్య ప్రారంచారు. ఈ కార్యక్రమం వలన అందరికీ వైద్యం అందుతుందన్నారు. బిపి షుగర్ క్యాన్సర్ టీబీ వారికి రక్త పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. డాక్టర్ మోసెస్ రాజ్, హెచ్ ఈ ఓ భీకు నాయక్ , సూపర??వైసర్ లు ప్రేమలత, విజయలక్ష్మి పల్లె దావఖన డాక్టర్ మానస హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, అలేఖ్య పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు చేయాడం బిఆర్ఎస్ పని : మండల అధ్యక్షులు నెమిల మహేందర్ గౌడ్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట, ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య రాజపేట మండలంలో ప్రధాన రహదారులు పైన హై లెవెల్ బ్రిడ్జిలు సాగునీరు అనేక సంక్షేమ పథకాలు ముందుండి ప్రగతి పథంలో నడుపుతుంటే బిఆర్ఎస్ నాయకులు అభివృద్ధి చూసి ఓర్వలేక ప్రభుత్వ మీద అసత్య ప్రచారాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నెమల మహేందర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రాజపేటలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఖబర్దార్ బిఆర్ఎస్ నేతల్లారా మీరు చేయలేని పనులు ఈ ప్రభుత్వం చేస్తుందనే చూడలేక ఓర్వలేక మండల ప్రజలను అయోమయానికి గురిచేయాలని చూస్తున్నారన్నారు. మీ వంకర బుద్ధుని రాజపేట మండల ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రతిపక్షంగా మీ సలహాలు సూచనలు ప్రజా ప్రభుత్వానికి అందిస్తే బాగుంటది అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పెంటయ్య గౌడ్, జిల్లా జనరల్ సెక్రెటరీ మసిరెడ్డి సురేందర్ రెడ్డి, కార్యదర్శులు ఇంజనరేష్, పిట్టల జయరాములు, ఏఎంసీ డైరెక్టర్ విట్టల్, నాయకులు మెందు భాస్కర్ రెడ్డి, మండల సర్పంచులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లకు మొబైల్ స్మార్ట్ ఫోన్లు అందజేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో అంగన్వాడి టీచర్లకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అందించిన మొబైల్ స్మార్ట్‌ఫోన్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, అంగన్వాడి టీచర్లు సమాజంలో చిన్నారుల అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్‌ఫోన్ల ద్వారా సేవలను మరింత సమర్థవంతంగా అందించవచ్చని, డిజిటల్ విధానాల ద్వారా పిల్లల ఆరోగ్యం, పోషణ, విద్యకు సంబంధించిన సమాచారాన్ని సులభంగా నమోదు చేసి పర్యవేక్షించవచ్చని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల పనితీరును మెరుగుపరచడంలో ఈ స్మార్ట్‌ఫోన్లు ఎంతో ఉపయోగపడతాయని, ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.

## ఇంధన సంక్షోభంతో మరింత దిగజారిన పాకిస్తాన్ పరిస్థితి.. ఈ రాత్రి నుంచి 'స్మార్ట్ లాక్‌డౌన్




**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07 :** మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న యుద్ధంతో ప్రపంచ వ్యాప్తంగా ఇంధన సంక్షోభం నెలకొంది. మన దేశంలోనూ ఎల్పీజీ కొరత ఏర్పడిన విషయం తెలిసిందే. అయితే, ఈ సంక్షోభ ప్రభావం దాయాది పాకిస్థాన్ పై తీవ్రంగా చూపింది. ఎంతలా అంటే.. ఏకంగా అక్కడ లాక్‌డౌన్ విధించే పరిస్థితి ఏర్పడింది.యుద్ధం కారణంగా హార్మూజ్ జలసంధిని మూసివేయడం, విదేశాల నుంచి చమురు రాకపోవడంతో పాక్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కుంటోంది. ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు పాక్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. "స్మార్ట్ లాక్‌డౌన్" విధించింది. చమురు వినియోగాన్ని తగ్గించేందుకు, ఉన్న నిల్వల్ని కాపాడుకునేందుకు తక్షణ చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రులతో జరిగిన ఉన్నతస్థాయి సమావేశం అనంతరం లాక్‌డౌన్ గురించి పాక్ ప్రధాని షెహబాజ్ షరీప్ స్వయంగా ప్రకటించారు.

ఆంక్షలు:

పంజాబ్, ఖైబర్ పక్తుంఖ్వా, బలూచిస్థాన్, ఇస్లామాబాద్, గిల్గిత్ బల్తిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ వంటి ప్రాంతాల్లో పలు ఆంక్షలు విధించారు. మార్కెట్లు, షాపింగ్ మాల్స్, వాణిజ్య కేంద్రాలను రాత్రి 8 గంటల కల్లా మూసివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఆంక్షల నుంచి మినహాయింపు ఇచ్చింది. ఖైబర్ పక్తుంఖ్వాలోని డివిజనల్ హెడ్‌క్వార్టర్స్‌లో మార్కెట్లు, షాపింగ్‌మాల్స్‌కు రాత్రి 9 గంటల వరకూ అనుమతి ఉంటుంది. జనరల్ స్టోర్స్, డిపార్ట్‌మెంట్ స్టోర్స్, అన్ని రకాల మాల్స్ వంటివి మాత్రం ఆంక్షల నిబంధనలకు అనుగుణంగా రాత్రి ఎనిమిది గంటలకే మూసేయాలి. బేకరీలు, రెస్టారెంట్లు, ఇతర ఫుడ్ ఔట్‌లెట్లకు మాత్రం రాత్రి 10 గంటల వరకు అనుమతించారు. అత్యవసర ఆరోగ్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా మెడికల్ స్టోర్స్, ఫార్మసీలకు మాత్రం ఆంక్షల నుంచి మినహాయింపు ఇచ్చారు.అదేవిధంగా పెళ్లి వేడుకలపై కూడా ఆంక్షలు విధించారు. వివాహ వేదికలు రాత్రి 10 గంటలకల్లా మూసివేయాలి. 10 తర్వాత ఇళ్లల్లో మాత్రమే పెళ్లి వేడుకలు జరుపుకోచ్చు. అయితే, తక్కువ మందితో మాత్రమే నిర్వహించుకోవాలి. ఈ ఆంక్షలన్నీ మంగళవారం నుంచి తక్షణమే అమల్లోకి వస్తాయని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో ఈ రోజు రాత్రి 8 గంటల నుంచే దేశవ్యాప్తంగా "స్మార్ట్ లాక్‌డౌన్" అమల్లోకి రానుంది.

తీవ్ర ఇంధన సంక్షోభం..

ఇరాన్ యుద్ధంతో పాక్ ప్రభుత్వం తీవ్ర ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఫలితంగా డీజిల్, పెట్రోల్ ధరలను ప్రభుత్వం రెండింతలు పెంచిన విషయం తెలిసిందే. డీజిల్ ధరలు 54.9 శాతం పెరగగా, పెట్రోల్ ధరలను 42.7 శాతం అధికం చేసింది. దీంతో లీటర్ డీజిల్ ధర రూ.520.35 (పాకిస్థానీ రూపాయలు)కు చేరగా, పెట్రోల్ రూ.458.41కి పెరిగింది. సవరించిన ధరలు శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీంతో పెట్రోల్ డీజీల్ ధరలు ఆ దేశ చరిత్రలోనే గరిష్ఠానికి చేరుకున్నాయి. ధరల పెంపుపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత, ఆందోళన వ్యక్తమైంది. దీంతో దిగొచ్చిన ప్రభుత్వం పెంచిన మరుసటి రోజే లీటర్ పెట్రోల్‌పై రూ.80 మేర తగ్గిస్తూ కీలక ప్రకటన చేసింది.శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఆ దేశ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా పెట్రోల్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో పెట్రోల్ ధర లీటర్‌కు 378 (పాకిస్తాన్ రూపీస్) కి చేరింది. తగ్గిన ధరలు అర్ధరాత్రి నుంచే అమల్లోకి వచ్చాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల కారణంగానే దేశీయంగా ధరలను పెంచాల్సి వచ్చిందని చెప్పారు. సాధారణ ప్రజలపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. అయితే, పెట్రోల్ ధరలను తగ్గించిన పాక్.. డీజిల్ ధరలను మాత్రం యథాతథంగా 520 (పాకిస్తాన్ రూపీస్) వద్దే ఉంచడం గమనార్హం.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మినీ మీటింగ్ హాల్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఇండ్ల నిర్మాణాల ప్రగతిని విప్ బీర్ల ఐలయ్య సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంత ఇంటి కళ నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే స్లాబ్ లెవెల్ పూర్తి అయిన ఇండ్లకు గృహప్రవేశాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వంగపల్లి ప్రాంతంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు కరెంట్, రోడ్లు, మంచినీటి సౌకర్యాలు వంటి మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడా మంచినీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇంకా పూరిగుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీరాములు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, ఏప్రిల్ 07, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేటలోని వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న గౌరీ శంకర్ ను రిలీవ్ చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ డిఆర్డిఏ, పిడి స్పందించడం లేదు. ఉత్తర్వుల సారాంశం ఈ విధంగా ఉంది. "యాదాద్రి భువనగిరి జిల్లాలోని సర్వే ఒ భూ రికార్డుల శాఖ పరిధిలో, రాజపేట మండలంలోని డిఆర్డిఏ కార్యాలయంలో పనిచేస్తున్న కమ్యూనిటీ సర్వేయర్ జె.గౌరి శంకర్ తన సేవలను భూ పునఃసర్వే (నక్ష) పనుల కోసం జిల్లా సర్వే కార్యాలయంలో వినియోగించాలంటూ దరఖాస్తు సమర్పించారు. ఈ విషయాన్ని పరిశీలించిన అధికారులు, జిల్లా కలెక్టర్ ఆమోదంతో, ఆయనను డి.ఆర్.డి.ఏ /సెర్ప్ కార్యాలయం నుండి జిల్లా సర్వే కార్యాలయానికి డిప్యూటేషన్ పై తిరిగి తీసుకురావాలని నిర్ణయించారు. తద్వారా ఆయన సేవలను బొమ్మలరామారం మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న పునఃసర్వే (నక్ష) పనులకు వినియోగించనున్నారు.అదేవిధంగా, సంబంధిత డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ని జె.గౌరి శంకర్ ని తక్షణమే రిలీవ్ చేయాలని అభ్యర్థించారు, తద్వారా ఆయన కొత్త స్థానంలో విధులు చేపట్టేందుకు అవకాశం కల్పించబడుతుంది. " ఈ విషయంపై పిడి స్పందంచాల్సిన అవసరం ఉంది.

Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.